



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 04 మార్చి 2026


# మహమ్మదాపూర్‌కు మహర్దశ

**మాదాపూర్ లా మారనున్న మహమ్మదాపూర్**

**అభివృద్ధి బాటలో వేగంగా పయనం**

**భారీ వెంచర్లతో గ్రామపంచాయతీకి 35 లక్షల ఆదాయం**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండల పరిధిలోని మహమ్మదాపూర్ గ్రామపంచాయతీ అభివృద్ధి దిశగా మహర్దశ రానుందనే విశ్వసనీయ సమాచారం వెలువడుతోంది. గ్రామ రెవెన్యూ శివారులో ఏర్పాటవుతున్న రెండు భారీ ప్రైవేట్ వెంచర్లు గ్రామ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నాయి.

అంకుర హోమ్స్ పేరుతో 30 ఎకరాలలో విల్లాల నిర్మాణం, రీదిర డెవలపర్స్ ఆధ్వర్యంలో సుమారు 27 ఎకరాలలో డూప్లెక్స్ విల్లాల నిర్మాణం త్వరలో నిర్మాణాలు జరగనున్నాయి ఈ రెండు ప్రాజెక్టుల వల్ల గ్రామపంచాయతీకి సుమారు రూ.35 లక్షల వరకు నిధులు సమకూరినట్లు సమాచారం.

**పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రభుత్వ ప్రతిపాదనలు**

గ్రామంలో ప్రభుత్వ అసైన్డ్ సర్వే నెంబర్ 321లో 22 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిని పరిశ్రమల ఏర్పాటు కోసం భూ సేకరణ చేయాలని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (TGIIC) ద్వారా ప్రతిపాదనలు సిద్ధం

మిగతా 2 లో..

# హలో జగ్గా జీ...... హౌ ఆర్ యు



**టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కి షేక్ హ్యాండ్ ఇచ్చి పలకరించిన రాహుల్ గాంధీ**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఏఐసిసి అధినాయకుడు రాహుల్ గాంధీ హాజరైన విషయం తెలిసిందే. డిసిసి అధ్యక్షుల సమావేశానికి ముందు కాంగ్రెస్ పిఏసి కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి

మిగతా 2 లో..

# పైతరలో రథోత్సవం ఊరేగింపు

**రమణీయంగా సాగిన మల్లికార్జున స్వామి రథోత్సవం :**

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**

శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున పైతర గ్రామంలో రథోత్సవం ఊరేగింపు రమణీయంగా సాగింది. రథోత్సవం అలంకరణ గ్రామానికి చెందిన ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు బంతిపూలతో విశేషంగా అలంకరణ చేశారు. అనంతరం పల్లకిపై ఊరేగింపుగా ఆలయ ఆవరణలోని స్వామి వార్లను రథంపై కొలువుదీర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణత్రిపాఠీ ఆచార్య, రంగంపేట పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాదవానంద



మిగతా 2 లో..

# కలెక్టర్ కార్యాలయంలో హోలీ సంబరాలు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిథి...**



2లో..

**అక్కన్నపేటలో రాయలసీమ,అజంతా రైళ్లు నిలపాలంటూ..**

## సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కు విజ్ఞప్తి

**స్వయంగా కలిసి విన్నవించిన మెదక్ ఎంపీ రఘునందన్**



**రామాయంపేట, మేజర్ న్యూస్**

2 లో..

# చేసేది అక్రమ దందా... పైగా బెదిరింపులా......

**మిరుదొడ్డి/ అక్బర్ పేట- భూంపల్లి, మేజర్ న్యూస్......**

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇటుక బట్టిలు నడిపిస్తున్న సంఘటన అక్బర్ పేట/



మిగతా 2 లో..

# మహమ్మదాపూర్‌కు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నట్లు తెలిసింది. పరిశ్రమలు ఏర్పడితే గ్రామ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు గ్రామ అభివృద్ధి వేగవంతం కానుంది.

***ప్రకృతి అందాలు ఆధ్యాత్మిక క్షేత్రంగా ఎదుగుతున్న గ్రామం***

గ్రామ రెవెన్యూ శివారులోని పార్వతీ పరమేశ్వర ఆలయం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతూ భక్తులను ఆకర్షిస్తోంది. గ్రామం చుట్టూ ఉన్న ఎత్తైన గుట్టలు, పచ్చని చెట్లు ఆహ్లాదకర వాతావరణాన్ని కలిగిస్తున్నాయి.

***"మాదాపూర్"లా మారనున్న మహమ్మదాపూర్?***

గ్రామ జనాభా 941 కాగా, సుమారు 800 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం సాగుతున్న వెంచర్లు, రాబోయే పరిశ్రమల ఏర్పాటు జరిగితే, మహమ్మదాపూర్ అభివృద్ధి పథంలో ముందంజ వేస్తూ మాదాపూర్లా మారడం అతిశయోక్తి కాదని గ్రామస్తులు భావిస్తున్నారు.

***గ్రామ రూపురేఖలు మారనున్నాయా?***

భారీ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, పరిశ్రమల ఏర్పాటు, పెరుగుతున్న గ్రామపంచాయతీ ఆదాయం మహమ్మదాపూర్‌ను మండలంలోనే అభివృద్ధి చిహ్నంగా నిలబెట్టనున్నాయని స్థానికులు విశ్వసిస్తున్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో హోలీ సంబరాలు





(మొదటి పేజీ తరువాయి..)

మెదక్ జిల్లా కలెక్టరేట్, అందనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ , అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి డకోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# హలో జగ్గా జీ..... హౌ ఆర్ యు

(మొదటి పేజీ తరువాయి..)

రాహుల్ గాంధీ హాజరయ్యారు. సమావేశం ముగించుకుని రాహుల్ గాంధీ వెళ్తున్న సందర్భం లో ఆయన కారు వద్దకు చేరుకోగానే ఏపిసిసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ అక్కడే ఉన్న జగ్గారెడ్డి ని చూసి రాహుల్ జీ .... జగ్గన్న ఈజ్ హియర్.. అంటూ రాహుల్ గాంధీ కి చెప్పారు. వెంటనే రాహుల్ గాంధీ జగ్గారెడ్డి వైపు చూసి చేతిని గట్టిగా పట్టుకుని హాయ్ జగ్గ జీ.. హౌ ఆర్ యు అంటూ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం కార్ లో ఎక్కి వెళ్లిపోయారు.

## పైతరలో రథోత్సవం ఊరేగింపు

(మొదటి పేజీ తరువాయి..)

సరస్వతి స్వామి పర్యవేక్షణలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం వద్ద టెంకాయలు, గుమ్మడి కాయలు కొట్టిన తరువాత సాంప్రదాయ బద్ధంగా రథోత్సవానికి నైవేద్యం సమర్పించి, రథాన్ని ముందుకు లాగారు. రథంపై మల్లికార్జున స్వామి వార్లను విహరించగా భక్తులు దర్శించుకొని పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేస్తూ గ్రామాస్తులు నీళ్ల సాకలు పెడుతూ మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ల నడుమ, శివసత్తుల పూనకాలతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ భానుప్రకాష్ రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, శేఖర్, లక్ష్మీనారాయణ, భూమయ్య, అంతయ్య, రాజు, నర్సింలు, కార్తీక్ రాజు, సాయిలు, సంతు, మల్లేశం గ్రామాస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్కన్నపేటలో రాయలసీమ,అజంతా రైళ్లు నిలపాలంటూ.. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ కు విజ్ఞప్తి

(మొదటి పేజీ తరువాయి..)

మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధి అక్కన్నపేటలో అజంతా, రాయలసీమ రైళ్లను నిలపాల్సిందిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ వాత్సవ ను కోరారు. ఆయన ఆదివారం సికింద్రాబాద్ లోని మేనేజర్ కార్యాలయంలో స్వయంగా కలిశారు. వీటిని ఆపడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది తొలగనుందన్నారు. రద్దీగా ఉండే అక్కన్నపేట స్టేషన్లో ఆపేలా చూడాలన్నారు. అలాగే తన పరిధిలో నూతనంగా జరుగుతున్న రైల్వే పనులపై ఎం.పీ చర్చించారు.

# చేసేది అక్రమ దందా... పైగా బెదిరింపులా......

(మొదటి పేజీ తరువాయి..)

భూశీపల్లి మండల పరిధిలోని నగరం గ్రామ శివారులో కొనసాగుతుంది. ఇటుక బట్టీలో బాలకార్మికులు పని చేస్తున్నారన్న సమాచారం మేరకు విషయ సేకరణకు ఇటుక బట్టీ దగ్గరకు వెళ్ళిన విలేకరి పై తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఇటుక బట్టి యజమాని తో పాటు బట్టీలో పని చేస్తున్న కార్మికులను ఉసి గొలిపి విలేకరిపై దాడికి ప్రయత్నించిన సంఘటన మంగళ వారం రోజున నెలకొంది. ఇటుక బట్టీ నడిపించడానికి కావలసిన అనుమతులను కోరగా దురుసుగా ప్రవర్తించడం పట్ల పలు అనుమానాలు వెలువడుతున్నాయి. బట్టీలలో మగ్గిపోతున్న బాలల నిండు జీవితాలతో చెలగాటం ఆడుతూ ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న వ్యవహారం పై సంబంధిత అధికారులు స్పందించి బాలకార్మిక వ్యవస్థ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పలువురు కోరుతున్నారు. వాస్తవాలను వెలికితీయడానికి వెళ్ళిన విలేకరిపై దురుసుగా ప్రవర్తించిన యజమానిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి

### అసైన్మెంట్ భూములమ్మకానికి అనే శీర్షిక స్పందన

# టి జి ఐ ఐ ద్వారా అసైన్డ్ భూములమ్మకానికి సిద్ధం

## రైతులకు కోటి పరిహారం, ఇంటి స్థలంఉద్యోగం డిమాండ్

కొండాపూర్ మేజర్ న్యూస్



కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామ శివారులో సర్వే నెం. 92లో గల 293 ఎకరాల 17 గుంటల భూమిని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (GIIC) పరిశ్రమల ఏర్పాటుకు వినియోగించేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో రైతులు తమ హక్కుల కోసం ముందుకు వచ్చారు. భూమి కోల్పోయే రైతులకు ఎకరానికి రూ.1 కోటి నష్టపరిహారం, 200 గజాల ఇంటి స్థలం, ఇంటికొక ఉద్యోగం కల్పించాలని మునిదేవునిపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ఆర్డీవో, తహసిల్దార్‌కు వినతిపత్రాలు సమర్పించారు. గ్రామపంచాయతీ అవసరాల నిమిత్తం 20 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. "పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వ అసైన్డ్ భూములు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం" అనే శీర్షికతో సూర్యా దినపత్రిక ప్రచురించిన వార్తకు స్పందిస్తూ గ్రామ పాలకవర్గం ఈ డిమాండ్లు ఉంచినట్లు తెలిపారు. రైతుల నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన పరిహారం, భరోసా కల్పించాలనే అభిప్రాయం గ్రామస్తులలో వ్యక్తమవుతోంది.

# రంగుల హోలీ..సంబరాల హోలీ

## పట్టణాలు, గ్రామాలల్లో చిన్నారుల సంబరాలు
## హ్యాపీ హోలీ అంటూ ఉత్సాహంగా ప్రజలు



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాలతో పాటు జహీరాబాద్ పట్టణంలో ఫాల్గుణ పౌర్ణమి పురస్కరించుకొని హోలీ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా చిన్నా పెద్దా అందరూ రంగులు చల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. యువత రంగు పొడులు, నీటితో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచే వీధుల్లో యువత గుంపులు చేరి “హ్యాపీ హోలీ” అంటూ ఒకరికి ఒకరు రంగులు రాసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు నీటి బెలూన్లు, పిచ్కారీలతో సందడి చేశారు. మహిళలు కూడా కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా పాత విభేదాలను మరిచి స్నేహభావంతో ముందుకు సాగాలని పలువురు సామాజిక నాయకులు పిలుపునిచ్చారు. హోలీ పండుగను ప్రజలందరు పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# పాంపాడ్ గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు చేపట్టిన గ్రామ సర్పంచ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని పాంపాడ్ గ్రామంలో గత 10 ఏళ్ల తర్వాత హ్యాండ్ బొర్లకు మరమ్మత్తులు సర్పంచ్ ను అభినందించిన గ్రామస్తులు వేసవి కాలని దృష్టిలో పెట్టుకొని మండల కేంద్ర పరిధిలోని పాంపాడ్ గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యగా గ్రామ నూతన సర్పంచ్ మనోహర్ రావు పాటిల్,ఉపసర్పంచ్ ముర్తుజ, పంచాయతీ కార్యదర్శి వేంకట్,యువ నాయకులు మొహమ్మద్, ఆధ్వర్యంలో గ్రామంలోని 10 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని మూడు హ్యాండ్ బోర్లను సోమవారం నాడు నీటి సమస్య పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.అనంతరం సర్పంచ్ మనోహర్ రావు పాటిల్ మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి అవసరం గ్రామ ప్రజలకు అధికంగా ఉంటుందని,గడిచిన వేసవి కాలంలో నీటి సమస్య లేకుండా గ్రామ ప్రజలు మిషన్ భగీరథ పై ఆధారపడి నీటి కొరత లేకుండా ఉన్నారని, మంజీరా నదిలో నీటి మట్టం తగ్గుతున్నందున మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కల్గొచ్చని,ప్రజలకు నీటి కొరత రాకుండా హ్యాండ్ బోర్లకు మరమ్మత్తులు చేయించామని తెలిపారు.మరమ్మతులకు దగ్గరుండి గ్రామ యువ నాయకులు మొహమ్మద్, గోపాల్ రెడ్డి అశోక్ నర్సింలు శ్రీకాంత్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు కేశయ్య,శిరోమణి, ఐమద్,గ్రామస్తులు తదితరులు సహకరించారు.

# పలు గ్రామాల్లో ఘనంగా హోలీ సంబరాలు



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు పలు గ్రామాలలో మంగళవారం నాడు హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా పిల్లలు,పెద్దలు,యువకులు మరియు నాయకులు,ప్రజాప్రతినిధులు ఆనందోత్సాహాలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు అనంతరం అందరూ వివిధ పాటలకు నృత్యాలు చేశారు,అంతకుముందు సోమవారం రాత్రి గ్రామ చవిడి వద్ద కట్టెలు,పిడకలు ఒకచోట పేర్చి పూజాకార్యక్రమాలు నిర్వహించి కామదహణం చేశారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో వార్డు8 కౌన్సిలర్‌పై అనర్హత ఉత్తర్వులు

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

**పార్టీ మార్పు ఆరోపణలపై చర్యలు**
**తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం2019 ప్రకారం నిర్ణయం**
**ఆర్డీఓ అధికారి ఉత్తర్వులు జారీ**
**వార్డు8 పదవి ఖాళీగా ప్రకటింపు.**



.ఇస్నాపూర్ పురపాలక సంఘానికి చెందిన వార్డు నెం. 8 కౌన్సిలర్ పాట్లోళ్ల మాధవి భర్త పాట్లోళ్ల నరేందర్ రెడ్డి రాజకీయ పార్టీ మార్పు చేసిన నేపథ్యంలో కౌన్సిలర్‌పై అనర్హత చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అంశంపై పరిశీలన చేపట్టిన అధికారుల సమక్షంలో విచారణ జరిపి నిర్ణయం తీసుకు న్నారు. ఇస్నాపూర్ మున్సి పాలిటీలో జరిగిన ఎన్నికల్లో పార్టీ గుర్తుతో గెలిచిన కౌన్సిలర్ తరువాత ఇతర రాజకీయ పార్టీలో చేరినట్లు ఫిర్యాదులు రావడంతో ఈ విషయాన్ని పరిశీలించినట్లు తెలిపారు. దీనిపై సంబంధిత పత్రాలు, ఆధారాలను పరిశీలించిన అనంతరం అధికారికంగా నిర్ణయం తీసుకున్నారు.తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం, 2019 లోని సెక్షన్ 20(2) ప్రకారం పార్టీ మార్పు చేసిన ప్రజాప్రతినిధిపై అనర్హత చర్యలు తీసుకునే అధికారాన్ని వినియోగిస్తూ సంబంధిత అధికారిగా ఉన్న ఆర్డీఓ అధిరాజేష్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల మేరకు ఇస్నాపూర్ మున్సిపాలిటీ వార్డు నెం. 8 కౌన్సిలర్ పదవి ఖాళీగా ప్రకటించబడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులకు తెలియజేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ల

# హోలీ హోలీల రంగుల హోలీ



**కోహిర్, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన కోహిర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో హోలీ హోలీల రంగ హోలీ చేమ్మకేలీల హోలీ అంటూ చిన్నారులు, పెద్దలు, రంగులు పూసుకుంటూ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ పండుగ శత్రువులను స్నేహితులుగా మార్చే శక్తి కలిగిన రోజు అని, బరువైన బాధలను తుడిచిపెట్టి, జీవితాన్ని రంగుల మయం చేసే ఉత్సాహపూరిత వేడుకలు జరుపుకున్నారు. హోలీ ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యత, ఆనందానికి ప్రతిరూపమని, ఈ పవిత్రమైన పండుగ హోలీ పండుగ అని, మనసులలో మధురమైన అనుభవాలు ఇతరులకు పరిచయం చేస్తూ అపరిమితమైన ఆనందోత్సాహాలతో హోలీ సంబరాలు జరుపుకున్నారు.

## ఆలయాల మూసివేత

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

చంద్రగ్రహణం ప్రభావంతో మంగళవారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వర ఆలయం,హనుమాన్ మందిరం,ముమ్మదేవి,రుక్మిణి పాండురంగ ఆలయం అలాగే మండలంలోని అన్ని ఆలయాలను వేకువజామున దేవిదేవతలకు అభిషేకం పూజాకార్యక్రమాలు నిర్వహించి మూసివేశారు,తిరిగి బుధవారం వేకువజామున సంప్రోక్షణ గావించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత భక్తులు దర్శనం చేసుకోవచ్చని ఆలయ అధికారులు,అర్చకులు తెలిపారు.



# మన ధర్మమే మనకు రక్ష..!

- మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి
- జహీరాబాద్ చేరుకున్న రథయాత్ర
- అడుగడుగునా నీరాజనం
- ఘనంగా స్వాగతం పలికిన పట్టణ భక్తులు





జహీరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని, మన ధర్మమే మనకు రక్షణగా ఉంటుందని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ అన్నారు. బర్దిపూర్ ఆశ్రమ వ్యవస్థాపకులైన శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్రపల్లకి సేవ రథయాత్ర ఆరవ రోజైన మంగళవారం ఉదయం 6 గంటలకు హద్నూర్ నుంచి బయలుదేరి న్యామతాబాద్, చౌరస్తా గంగ్వార్, బంగ్లా మీర్జాపూర్, కొత్తూర్, బీదర్ క్రాస్ రోడ్ గ్రామాల మీదుగా రాత్రికి జహీరాబాద్ కైలాసగిరి శివాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతాన్ని అందించారు. భారతీయ సనాతన ధర్మం గొప్పదని, మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఇతర సంస్కృతులను అనుసరించడం సముచితం కాదని, మన ధర్మమే మనకు నిజమైన రక్షణగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. మనిషి పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి దశలోనూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అణువణువునా నిండి ఉన్నాయని చెప్పారు. విదేశీ సంస్కృతిని అతి ఉత్సాహంతో అనుసరించడం అనేది మంచి పద్ధతి కాదని తీవ్రంగా మండిపడ్డారు. మన మూలాలను మరిచిపోకుండా సనాతన విలువలను కాపాడుకోవాలని సూచించారు. పాదయాత్ర భక్తులకు కొత్తూర్, జహీరాబాద్ లలో డాక్టర్. శరణప్ప, నర్సింహారెడ్డి, అల్లాడి నరసింహులు, రాజయ్య బెజగం, సాయిరెడ్డి విఠల్ రెడ్డి, నామరవి కిరణ్, బిర్నెల్లి విద్యాసాగర్ తదితరులు ఏర్పాట్లను చేశారు.

## 31 వార్డు లో ఘనంగా హోలీ వేడుకలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

హోలీ పండగ పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి లోని 31 వ వార్డులో కౌన్సిలర్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. వార్డు ప్రజలు అందరూ కలిసి రంగులు చల్లుకుంటూ తమ ఆప్యాయతను పంచుకున్నారు. కౌన్సిలర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హోలీ పండగ... శుభాకాంక్షలు..!

### మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ

జహీరాబాద్ మేజర్ న్యూస్ :



హోలీ అంటే రంగుల పండుగ మాత్రమే కాదని, మనషుల మధ్య ఉన్న విభేదాలను తొలగించే మైత్రి పండుగ హోలి పండగని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ శత్రువులను స్నేహితులుగా మార్చే శక్తి కలిగిన రోజు అని, బరువైన బాధలను తుడిచిపెట్టి, జీవితాన్ని రంగుల మయం చేసే ఉత్సాహపూరిత వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. హోలీ ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యత, ఆనందానికి ప్రతిరూపమని, ఈ పవిత్రమైన రోజున మన మనసులలో ఉన్న అహంకారాన్ని, ద్వేషాన్ని, అసూయను తొలగించుకుని, స్నేహ బంధాలను మరింత బలపర్చుకుందామని, మీకు మీ కుటుంబానికి, స్నేహితులకు, బంధువులకు మధురమైన అనుభవాలు, అపరిమితమైన ఆనందం కలగాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## హోలీ సంబరాలు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

హోలీ ఆనందాల ఖేళీ ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి లోని శ్రీనివాస్ నగర్ కాలనీవాసులు అంతా కలిసి రంగులు జల్లుతూ ఆటపాటలతో సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల శ్రీనివాస్ నగర్ కాలనీలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ గౌడ్, రవీందర్, గౌరవాధ్యక్షులు మాణిక్ రావు ,శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు రమేష్ నాయక్ రమేష్, విట్టల్ రెడ్డి,హరి సింగ్ శ్రీనివాస్ రెడ్డి, మనోహర్, సంజీవ్ రవికుమార్, అందరూ కలిసి ఎంతో అంగరంగ వైభవంగా కాలనిలో హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది. హోలీ పండగ స్నేహానికి, ఐక్యతకు ప్రతీకగా వారు అభివర్ణించారు.

## ఆలయాలు మూసివేత

రామాయంపేట మేజర్ న్యూస్



నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా గ్రామంలోని పంచముఖ హనుమాన్, శివాలయాలను మూసివేసామని గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి అన్నారు. ఈ చంద్రగ్రహణం మధ్యాహ్నం 3:15 నిమిషాల నుండి సాయంత్రం 6:45 నిమిషాల వరకు కొనసాగుతుందన్నారు. గ్రహణం సమయంలో గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చంద్రగ్రహణం వీడిన తర్వాత ఆలయాలను పరిశుభ్రం చేసుకొని పూజలు అందిస్తామన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి...

పాపన్నపేట మేజర్ న్యూస్:



పురుగు మందు తాగి చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ట్రప్రకారం...గ్రామానికి చెందిన జిన్న దుర్గాభవాని(24) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తుంది.తరచూ అనారోగ్య విషయమై ఇంట్లో బాధపడుతూ ఉండేది.గత నెల 27న రాతి వేళ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగింది.ఈ క్రమంలో కుటుంబీకులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా హాస్పిటల్ కు తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది.మృతురాలి తండ్రి బాలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలోని హోలీ సంబరాలు

తూప్రాన్ మేజర్ న్యూస్

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని ఏడవ అంగన్వాడీ కేంద్రంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు,, మంగళవారం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో కలిసి రంగులు పోసుకొని ఆనందాన్ని పంచుకున్నారు అంగన్వాడి టీచర్ ఇందిరా ఆధ్వర్యంలో రంగులు చల్లుకొని ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు, తో పాటు తదితరులు పాల్గొన్నారు



# 5 నుండి మల్లన్న పండుగ కళ్యాణ మహోత్సవం..

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి, మేడలమ్మ, కేతమ్మల కళ్యాణ మహోత్సవం,పండగ ఈ నెల 5 తారీఖు నుండి 5 రోజులపాటు పండగ ఘనంగా కొనసాగుతుందని యాదవ సంఘం సభ్యులు తెలిపారు. మొదటిరోజు గంగ బోనం, రెండవ రోజు గంపల ఊరేగింపు, మూడవరోజు స్వామి వారి కళ్యాణం, అన్నదానం, అగ్నిగుండాలు, నాలుగో రోజు ఎల్లమ్మ, మునిరాజుల కళ్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

### రంగుల హోలీ సంబరాలతో....

# కళకళలాడిన పట్టణాలు, గ్రామాలు

**స్నేహం, ఐక్యతకు ప్రతీకగా ఘనంగా హోలీ సంబరాలు.**

**రంగుల చల్లుకుంటూ హ్యాపీ హోలీ అంటూ ఉత్సాహంగా ప్రజలు.**

**చిన్నారుల ఆటపాటలతో హోలీ వేడుకలకు మరింత రంగు.**

**గ్రామాలు, పట్టణాల్లో ఉత్సాహంగా హోలీ సంబరాలు.**

**పిచ్కారీలతో చిన్నారుల సందడి రంగులతో యువత హోరెత్తింపు.**

**మిత్రులు, బంధువులతో కలిసి హోలీ వేడుకలు జిల్లాలో రంగుల పండుగకు ప్రజల భారీ స్పందన.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా జరుపుకునే హోలీ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా చిన్నా పెద్దా అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను నిర్వహించారు. ఉదయం నుంచే వీధుల్లో యువత గుంపులు చేరి "హ్యాపీ హోలీ" అంటూ ఒకరికి ఒకరు రంగులు రాసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు నీటి బెలూన్లు,







చల్లుకుంటూ సంబరాల్లో మునిగిపోయారు. యువత రంగు పొడులు, నీటితో ఒకరిపై ఒకరు పిచ్కారీలతో సందడి చేశారు. మహిళలు కూడా కుటుంబ సభ్యులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా పాత విభేదాలను మరిచి స్నేహభావంతో ముందుకు సాగాలని పలువురు సామాజిక నాయకులు పిలుపునిచ్చారు. హోలీ పండుగ మనుషుల మధ్య ప్రేమ, ఐక్యతను పెంపొందించే పండుగగా నిలుస్తుందని తెలిపారు. అనేక ప్రాంతాల్లో స్థానిక యువకులు, సంఘాల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంగుల హోలీతో ప్రాంతం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది

## ప్రధమ డిజిటల్ హెల్త్ స్క్రీనింగ్ మరియు హెల్త్ రికార్డు ఆవిష్కరణ.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**



చిట్కుల్ గ్రామము నందు గల మహేశ్వర హాస్పిటల్ వడ్డెర కాలనీలోని ఎం పీ పీ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం జరిగినది. ఈ సందర్భంగా 4 మరియు 5 తరగతి విద్యార్థుల కన్ను, చెవి, ముక్కు, నోరు,దంత పరీక్షలు మరియు పోషణలో సమృద్ధి (పిండి పదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు, ఖనిజ లవణాలు) అంశములపై అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ శిబిరాన్ని నాగేశ్వర రావు , ఎం.ఈ.ఓ, పటాన్ చెరు మరియు ప్రధానఆధ్యాపకురాలు సైదమ్మ కలిసి ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్య డిజిటల్ రికార్డుల సమీకరణ ద్వారా అధికారులకు విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షణ సులభతరం అవుతుందని, ఈ ప్రక్రియ సంగారెడ్డి లోనే ప్రథమమని, ఇది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రక్రియకు మద్దతు ఇవ్వగలదు మరియు అవసరమైన సందర్భములలో తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించుటకు దోహదపడునని మహేశ్వర సీనియర్ డైరెక్టర్ డాక్టర్. క్రిష్ణారావు అభిప్రాయ పడినారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ కు, ఎం.ఈ.ఓ, ప్రధానఆధ్యాపకురాలు మరియు ఇతర టెక్నికల్ సిబ్బందికి, టెక్నికల్ గా సహకరించిన టెలి మెడిసిన్ సొసైటీ రిజువెన్ ఉమా మహేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హర్షిత, డాక్టర్ బసంత్ మరియు ఇతర వైద్య బృందం మరియు ఏవో చలపతి రావు ఏ కార్యక్రమం లో పాల్గొన్నారు. పూర్తి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను డిజిటల్ రికార్డు ద్వారా పొందుపరిచి ఎం.ఈ.ఓ కి అందజేయనున్నారు. మొదటి విడతలో 4 మరియు 5 తరగతులకు రెండవ విడతలో 1,2 ,3 తరగతుల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ స్క్రీనింగ్ అయిన పిమ్మట పూర్తి రికార్డులను ఎంఈఓకి అందచేస్తారు.

## ఘనంగా హోలీ వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మంగళవారం హోలీ వేడుకలను సంగారెడ్డి లో పలు కాలనీల్లో ఘనంగా జరుపుకున్నారు. యువత చిన్నారులు ఒకరికొకరు హోలీ సందర్భంగా రంగులు చళ్ళు కుంటూ సెల్ఫీ లు దిగుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలుప్రాంతాల్లో ఆటపాటలతో హోలీ ఆడుతూ యువత హోలీ పండగ ను ఉత్సాహం గా జరుపుకున్నారు. పదవ వార్డులో జరిగిన హోలీ వేడుకల్లో కౌన్సిలర్ శైలేష్ రెడ్డి పాల్గొని యువత కు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం నాగ్సాన్పల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ కాశీపురం రవికుమార్ అధ్వరంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. గ్రామంలో ఒక్కరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్, వార్డు మెంబర్లు రవి, లతా, సుమిత్ర. మంగమ్మ,నర్సింలు, సుధా నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్ యువకులు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఘనంగా హోలీ వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం నందికంది గ్రామంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని యువకులు ఒకరికొకరు రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ హోలీ అంటే హోలీక రాక్షసి దహనానికి సంబందించినదని, పవిత్రమైన అగ్నితో చెడును నాశనం చేయడాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు. ఈ వేడుకలో నాయకులు చింటూ గౌడ్ గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైన్స్ షాపులు బంద్..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో హోలీ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు మంగళవారం వైన్స్ షాపులు బంద్ చేయించడం జరిగిందని ఎక్సైజ్ ఎస్ఐ విజయ సిద్ధార్థ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఈ నేపథ్యంలో వైన్స్ షాపులు 36 గంటలు బంద్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో షాపులోని బందు చేయించామన్నారు. ప్రజలు ఎక్సైజ్ శాఖ సహకరించాలన్నారు.

# అంతరాలను అధిగమించే ఆనందాల హోలీ

## అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం.



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

తెలంగాణ అస్తిత్వం, హోళి పండుగను పురస్కరించుకుని మంగళవారం రోజున రుస్తుం ఆర్ట్ గ్యాలరీ జిల్లా కేంద్రంలో "అంతరంగుల ఆనందాల హోళి" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హోలీ హోళీలరంగా హోళీ చెమ్మకేళిల హోళి" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామం "మొగ్గా" గోగులుపుచే గోగులుగాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్పించేవని అన్నారు.తెలంగాణ పండుగలకు సీఎం పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారన్నారు. హోలీ జనచైతన్యాన్ని ఆట పాటలద్వారా సంస్కృతిని జాగృత పరుస్తాయని సహజీవనాన్ని పెంపొందించి శోభాయమానంగా తీర్చిదిద్దుతాయన్నారు. అంతరాలను అధిగమించే అంతరంగుల భాహ్యపండుగ రంగుల హోళి, సహజీవన సౌందర్యానికి ప్రతీక అని, ప్రేమానురాగాలు సమత మమత ఆప్యాయతలు పెంపొందించి సుఖసంతోషాలతో ప్రపంచం ఎదుర్కొంటున్న దుర్మార్గ చర్యలను ఎండగడుతూ ఐక్యతను చాటుతాయని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షిస్తూ అందరికి హోలీ కలర్ఫుల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల బతుకమ్మ బోనాలు కోలాటం, అసైదూల ఆత్మీయతలే తెలంగాణ శ్రమజీవన పండుగలు. ప్రభుత్వం ఆరోగ్య దృష్ట్యా గుంపులు గుంపులుగా కెమికల్ రంగులు వాడకుండ వాడవాడలా, ప్రకృతి రంగులతో ప్రతి ఒక్కరు ఇంట్లో హోళి అనందాలను పంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం,నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్,రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# రంగుల్లో మునిగిన రామాయంపేట. హృదయాలను కలిపిన సంబురాలు.

**రామాయంపేట, మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రామాయంపేట రంగుల్లో మునిగింది.సోమ, మంగళవారాల్లో చిన్నారుల నవ్వులు, యువత ఉరకలతో సంబరాలతో చిందులేశారు.ఊరంతా కలిసి పెద్ద రంగు- రంగోలీగా మారిపోయింది. ఈసారి నిండు ఉత్సాహం, ప్రేమతో ఘనంగా జరిగింది.హృదయాలను తాకిన అద్భుతమైన ఐక్యతా ఉత్సవంగా!ముందురోజు రాత్రి హోలికా దహనంతో మొదలైన వేడుకలు... ఉదయం నుంచే రంగుల ఆటలతో మహా సందడిగా మారాయి. గులాబీ, పచ్చ, పసుపు, నీలం,ఏ రంగు చూసినా ఆనందం పరవళ్లు తొక్కింది.యువకులు బైకులపై తిరిగి స్నేహితులపై రంగుల వర్షం కురిపిస్తుంటే... పెద్దలు ఒకరినొకరు కౌగిలించుకుని "హ్యాపీ హోలీ" అంటూ కళ్లలో ఆనందం తిరిగారు.ఇది కేవలం రంగుల ఆట కాదు ఇది ద్వేషాలు కడిగేసే, బంధాలు బలపరిచే, ప్రేమను విస్తరింపజేసే గొప్ప సందేశంగా చెప్పొచ్చు.



# పక్కా ప్రణాళికతో చదివితే విజయం సొంతం

## శ్రీపాద రామ్ మోటివేషనల్ స్పీకర్




**మర్కూక్ మేజర్ న్యూస్ :**

ఈ నెలలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కూక్ విద్యార్థులందరూ ఉత్తమ మార్కులతో విజయం సాధించుటకు ప్రముఖ ప్రేరణ- వ్యక్తిత్వ వికాస నిపుణులు శ్రీ మదునూరి శ్రీపాద రామ్ విద్యార్థులలో జ్ఞాపకశక్తి, అనుకూల వైఖరి పెంపొందించుటకు మంత్రముగ్ధులను చేసే విధంగా ప్రేరణాత్మక సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థికి క్రమశిక్షణ, జీవిత విలువలను నేర్పుతుందని క్రమశిక్షణతో తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఆకర్షణకు లోను కావద్దని మొబైల్ ఫోన్లకు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలని విద్యార్థులను ఆకట్టుకునేలా సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఉపసర్పంచ్ సాయిని మహేష్, శ్రీపాద రామ్ ను శాలువా మెమెంటుతో సత్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఉపాధ్యాయ బృందం శ్రీపాద రామును శాలువా తో ఘనంగా సత్కరించారు. సమావేశానికి కార్యక్రమానికి టెంటు, మైకు వసతి కల్పించిన స్థానిక ఉపసర్పంచ్ సాయిని మహేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ మాట్లాడుతూ కష్టపడి చదవడం కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మర్కూకు మండల పిఆర్టీయు అధ్యక్షుడు శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వం రావు వందన పద్మా రెడ్డి రమణారావు రమేష్ బుచ్చయ్య మాధవి కవిత ఘౌసియా స్వామి, మునీర్ నాయక్ సుధాకర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

# రైల్వే జీఎంను కలిసిన ఎంపీ రఘునందన్ రావు

## - పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చించిన ఎంపీ

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**



సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ని మంగళవారం మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా తెల్లాపూర్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్.యు.బి) పనుల పురోగతిపై జీఎంతో చర్చించారు. అలాగే ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఎంఎంటిఎస్ సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. తెల్లాపూర్ నుండి ఈదుల నాగులపల్లి వరకు, తెల్లాపూర్ నుండి ఇక్రిసాట్ వరకు ఎంఎంటిఎస్ విస్తరణ చేయాలని, అలాగే ట్రైన్ల సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈదుల నాగులపల్లి ప్రాంతంలో రైల్వే టెర్మినల్ ఏర్పాటు చేయాల్సిందిగా కూడా జీఎంని కోరారు. ఈ టెర్మినల్ ఏర్పాటు ద్వారా భవిష్యత్తులో రైల్వే రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. తెల్లాపూర్ ఎంఐజి ప్రాంతం మధ్యలో ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించే విధంగా ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని, వీలైనంత తొందరగా డీపీఆర్ తయారు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

# బీదల బస్తీలో సమాజంలో స్నేహం, ప్రేమ, ప్రోత్సహించే విధంగా యువన హోలీ సంబరాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీదల బస్తీ యువకులు హోలీ పండుగ సందర్భంగా కామదహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా వారు సంప్రదాయాన్ని పునరుద్ధరించి, సమాజంలో ఐక్యతను పెంపొందించారు. అనంతరం బస్తీవాసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆనందంగా, సుఖసంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం హోలీ పండుగ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, సమాజంలో స్నేహం, ప్రేమ, ఐక్యతను ప్రోత్సహించే విధంగా జరిగింది. బస్తీ యువత ఈ పండుగను సంబరంగా, సాంస్కృతికంగా జరుపుకుంటూ, సమాజానికి మంచి సందేశాన్ని అందించారు.



# 'ఇళ్ళపట్టాలు ఇవ్వాలి' వినయ్‌కుమార్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గాంధీనగర్ డివిజన్ శ్రీస్వామి వివేకానందనగర్ బస్తీవాసులకు మంజూరైన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళపట్టాలు వెంటనే అందజేయాలని మంత్రి పొన్నంప్రభాకర్‌ను బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్‌కన్వీనర్ ఏ.వినయ్‌కుమార్ కోరారు.బస్తీవాసులతో మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రిని వినయ్‌కుమార్ ను కలిసారు. వారం రోజుల్లో పట్టాలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని వినయ్‌కుమార్ తెలిపారు. ఎంబీ కృష్ణ, జ్ఞానేశ్వర్, ఆనంద్‌రావు ,బస్తీవాసులు మంత్రిని కలిసన వారిలో ఉన్నారు.

## హైదరాబాద్‌లో గీతం ఫార్మసీ పరిశోధనలో ఎం.అనూషకు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని ఎం.అనూషకి పీహెచ్.డీ. పట్టా కేటాయించబడింది. 'బయోలాజికల్ మ్యాట్రిక్స్‌లో ఎంచుకున్న ఔషధాల అంచనా కోసం ఎల్సీ-ఎంఎస్/ఎంఎస్ పద్ధతుల అభివృద్ధి,ధృవీకరణ' అనే అంశంపై ఆమె పరిశోధన పూర్తిచేసి సిద్ధాంత వ్యాసం సమర్పించారు.ఈ పరిశోధనలో అనూష, మానవ ప్లాస్మాలో క్యాన్సర్ నిరోధక ఔషధాలైన అస్కిమినిబ్, ఫ్రక్విన్టినిబ్, లుర్బినెక్టెడిన్లను సున్నితంగా లెక్కించే పద్ధతులను అభివృద్ధి చేసి ధృవీకరించారు. ఫార్మకోకినెటిక్, జీవ లభ్యత, క్లినికల్ అధ్యయనాలకు అనుకూలతను చూపిన ఈ పరిశోధనకు డాక్టర్ రాంరెడ్డి గొడెల మార్గదర్శకత్వం అందించారు.గీతం విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ, విభాగాల అధిపతులు, సిబ్బంది అనూషను అభినందించారు.



నాంపల్లి క్రిమినల్ కోర్టుకు చెందిన సీనియర్ న్యాయవాది గంప వెంకటేశం వివాహ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహచర న్యాయవాదులు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. న్యాయ వృత్తిలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ సహచరులు శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి శావుకరు శ్రీను, అమర్ గుప్తా, రాజ్ కుమార్,పి. అశోక్ రెడ్డి, ఆనంద్ కుమార్ గౌడ్, ఏకంబరం, వేణు గోపాల్, దేవేందర్ న్యాయవాదులు పాల్గొన్నారు. గంప వెంకటేశం దంపతులకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిచారు. సోమాజిగూడ /మేజర్ న్యూస్ :

# మియాపూర్ పీజీ హాస్టల్‌లో విషాదం

## ప్రేమ విఫలమై యువ నర్స్ ఆత్మహత్య



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ మక్తా మహబూబ్‌పేటలో ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ చోటుచేసుకుం ది.ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా నారాయణఖేడ్‌కు చెందిన మేఘవత్ సోని బాయి (20) మియాపూర్ మక్తలోని ఫస్ట్ హెల్త్ ల్యాబ్స్‌లో స్టాఫ్ నర్సుగా పనిచేస్తూ రెడ్డి ఎంక్లేవ్‌లో ఉన్న పీజీ హాస్టల్‌లో నివసిస్తోంది. గత ఏడాది నుంచి ఆమె అక్కడే విధులు నిర్వహిస్తోంది.సోమవారం పనికి వెళ్లకుండా హాస్టల్ గదిలో ఉన్న సోని, రాత్రి వరకు బయటకు రాకపోవడంతో సహచరులకు అనుమానం వచ్చింది. రాత్రి సుమారు 10 గంటలకు విధుల నుంచి తిరిగి వచ్చిన స్నేహితులు గది తలుపులు లోపల నుంచి గడియ పెట్టినట్లు గమనించారు. పలుమార్లు పిలిచినా స్పందన లేకపోవడంతో హాస్టల్ యాజమాన్యంతో కలిసి కిటికీ ద్వారా చూడగా, సోని పైకప్పు ఉక్కుకు చున్నీతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది.వెంటనే తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి ఆమెను కిందకు దించి మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు .స్వగ్రామానికి చెందిన ఓ యువకుడితో ప్రేమ సంబంధం ఉన్నట్లు సమా చారం. వారి మధ్య ఇటీవల జరిగిన గొడవల కారణంగా మనస్తాపానికి గురై ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఆపన్న హస్తం

## ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్‌కు చెందిన షమిమ్ బేగం కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా రూ.3,25,000 ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తమని తెలిపారు. ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్య మని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. సహకారం అందించినందు కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

**▸▸సామాజిక సేవలో మానసిక సంతృప్తి ▸▸పేద విద్యార్థులకు అల్పాహారం పంపిణీ కార్య క్రమంలో కపిల్ కుమార్ అగర్వాల్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరిలో మానసిక సంతృప్తి కలుగుతుందని కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ తెలిపారు. పుట్టిన రోజు వేడుకలు, ఇతర సంబరాల పేరుతో డబ్బును వృధా చేయకుండా పేదలు, అనాథల మధ్యలో పుట్టిన రోజు, పెళ్లి రోజులు జరుపుకోవడం ద్వారా వారికి కడుపు నిండా బోజనం అందించవచ్చని తద్వారా వారి దీవెనలు పొందవచ్చని ఆయన తెలిపారు. కృష్ణ గోపాల సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పేద విధ్యార్దులకు అల్పాహారం పంపిణీ చేసినట్లు కపిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పరాభవనామ సంవత్సరం పంచాంగం ఆవిష్కరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో పరాభవనామ సంవత్సరం పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, దేవాలయం కార్యదర్శి సత్యనారాయణ, పెల్లూరి సత్యనారాయణమూర్తి, సిహెచ్. మంగపతి రావు, భావన శ్రీనివాస్‌లు హాజరై పంచాంగం ఆవిష్కరణ గావించారు. పరాభనామ సంవత్సరం అందరికి ఇబ్బందులు లేకుండా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్బంగా వారు ఆకాంక్షించారు. దేవాలయం తరపున, వనస్థలిపురం భక్త సమాజం తరపున మొద్దు లచ్చిరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, సీతారామశర్మ, తాతయ్య, పరమేష్, దుర్గాప్రసాద్, మహంకాళి రామక్రిష్ణ, భక్తులు పాల్గొన్నారు.



చంద్ర గ్రహణము కారణంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో అభిషేకము, అలంకరణ, నివేదన శ్రీ స్వామి వారికి మహా హారతి అనంతరము ఉ.9.00 గం.లకు ఆలయ వేద పండితులు, అర్చకులు, ధర్మకర్తలు తోకటి కిరణ్ కుమార్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్ గౌడ్, మాజీ ధర్మకర్తలు మధు సాగర్, సి.హెచ్ యాధి రెడ్డి , సిబ్బంది, భక్తుల సమక్షములో ద్వార బంధనం గావించబడినది. తిరిగి 04 బుధవారం ఉ.6.00 గం.లకు సంప్రోక్షణ, 7.00 గం.లకు అభిషేకము అనంతరము భక్తులకు దర్శనములు కల్పించబడును కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# చిన్న పిల్లల కేరింతలతో ఆనందాల హోలీ



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లో గ్రామంలో హోలీ పండుగ చిన్నపిల్లల కేరింతలతో ప్రత్యేకంగా జరుపుకున్న నైన్త్ వార్డు లో చిన్న పిల్లల ఆటపాటలతో కన్నుల విందుగా కనిపించింది.హోలీ అనేది హిందువుల పవిత్రమైన పురాతన సంప్రదాయం , భారతదేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ సెలవుదినం, ఇతర దేశాలలో ప్రాంతీయ సెలవులు కూడా ఉన్నాయి. ఇది ఒక సాంస్కృతిక వేడుక, ఇది హిందువులు మరియు హిందువులు కానివారు ఒకరిపై ఒకరు రంగు నీరు మరియు పొడిని చల్లుకోవడం ద్వారా ఆనందించడానికి మరియు ఇతర వ్యక్తులతో ఆడుకోవడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఇది భారత ఉపఖండంలో కూడా విస్తృతంగా ఆచరించబడుతుంది . హోలీని శీతాకాలం చివరిలో, హిందూ చంద్ర-సౌర క్యాలెండర్ నెల చివరి పౌర్ణమి రోజున జరుపుకుంటారు, ఇది వసంతాన్ని సూచిస్తుంది, దీని వలన తేదీ చంద్ర చక్రంతో మారుతుంది. పండుగకు అనేక ఉద్దేశ్యాలు ఉన్నాయి; ముఖ్యంగా, ఇది వసంతకాలం ప్రారంభాన్ని జరుపుకుంటుంది. 17వ శతాబ్దపు సాహిత్యంలో, దీనిని వ్యవసాయాన్ని జరుపుకునే, మంచి వసంత పంటలను మరియు సారవంతమైన భూమిని స్మరించుకునే పండుగగా గుర్తించారు. హిందువులు వసంతకాలం యొక్క సమృద్ధిగా ఉన్న రంగులను ఆస్వాదించడానికి మరియు శీతాకాలానికి వీడ్కోలు చెప్పే సమయం అని నమ్ముతారు. చాలా మంది హిందువులకు, హోలీ పండుగలు తెగిపోయిన సంబంధాలను పునరుద్ధరించడానికి మరియు పునరుద్ధరించడానికి , విభేదాలను అంతం చేయడానికి మరియు గతంలో పేరుకుపోయిన భావోద్వేగ మలినాలను వదిలించుకోవడానికి ఒక సందర్భాన్ని సూచిస్తాయి ఈ కార్యక్రమాన్ని కొంచెం గ్రామంలో ని తొమ్మిదవ వార్డ్ సభ్యులు చిన్నపిల్లల కేరింతలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంతోషాలను వ్యక్తం చేశారు. ఈ వేడుకలను అద్దిరిజ ఆశ్రిత శ్రీహరి మధుప్రియ రాము నిత్య తదితర వార్డు లోని పిల్లలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందాలను వ్యక్తం చేశారు

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో లక్ష పుష్ప అర్చన



**కొల్చారం సూర్య మెజార్ న్యూస్.**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోపైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సహిత సన్నిధిలో శ్రీ శ్రీశ్రీమాధవానంద స్వామి దివ్యఆదేశానుసారంగా లక్ష పుష్పార్చన ఘనంగా మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది శ్రీ భ్రమరాంబ దుర్గా స్వామి సేవలో సకల అష్ట ఐశ్వర్యాలతో పులకితులవుతామని కోరిన కోరికలు కొంగు బంగారమై ఎల్లవేళలా అండగా ఉంటారని నమ్మిన భక్తులకు మేలు చేసి స్వామి వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించిన పాలా భిషేకం శివ కళ్యాణం మొదలైన కార్యక్రమంలో జరిగినవి అనంతరం స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి సర్పంచ్ రవితేజ రెడ్డి మురళి గౌడ్ మల్లేశం సాయిలు బోయిని నరసింహులు రాజు శివకుమార్ గోవింద్ గారి ఫ్యామిలీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పైతర గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సహిత సన్నిధిలో శ్రీ మాధవానంద స్వామి ఆదేశాను సారంగా లక్ష పుష్పార్చన ఘనంగా మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించబడింది పాలాభిషేకం శివ కళ్యాణం మొదలైన కార్యక్రమంలో జరిగినవి ఈ ఈ కార్యక్రమం కనుల పండగగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి సర్పంచ్ రవితేజ రెడ్డి మురళి గౌడ్ మల్లేశం సాయిలు బోయిని నరసింహులు రాజు శివకుమార్ గోవింద్ గారి ఫ్యామిలీ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు పాల్గొన్నారువార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ వేడుకలు

**మేజర్ న్యూస్, నంగునూరు,-**

నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు పూసుకొని, నృత్యాలతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఒకరి కొకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.నంగునూరు మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సనాధుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ ల ఘోరం మండల అధ్యక్షులు కోల శ్రీధర్ గౌడ్, వార్డు సభ్యులు, హమాలి యూనియన్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొని సంతోషంగా జరుపుకున్నారు.



# చంద్రగ్రహణం నేపథ్యంలో ఏడుపాయల ఆలయం మూసివేత

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



చంద్రగ్రహణం నేపథ్యంలో రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని ఉదయం 6 గంటలకు మూసివేశారు. వేకువ జామున 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, అలంకరణ నిర్వహించిన అనంతరం ఆలయాన్ని మూసివేసారు. బుధవారం వేకువ జామునే ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం ఉదయం 7 గంటల నుంచి అమ్మవారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందని ఆలయ అధికారులు, అర్చకులు పేర్కొన్నారు.



# ఘనంగా హోలీ వేడుకలు .....

**చిన్నకోడూర్, (సూర్య) మేజర్ న్యూస్ :**

మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీవేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండుముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్న పిల్లలు బాటిల్లలో రంగులు కలిపి, మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగుపూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు.పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హోలీ వేడుకలు జరుపుకున్నారు.చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు పూసుకొని, నృత్యాలతో హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు..

## -గ్రామస్తుల హర్షం

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని దాచారంలో గ్రామస్తుల విద్యుత్ సమస్యను గుర్తించి వెంటనే నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో నూతన సింగిల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయగా సర్పంచ్ బైర మానస కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బైర మానస మాట్లాడుతూ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,స్థానిక నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి సహకారంతో,అధికారుల ప్రోత్సాహంతో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించేలా శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.సమస్యను గుర్తించి నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకురావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అంతకుముందు గ్రామంలోని తాపాల లక్ష్మీనరసింహస్వామిని సర్పంచ్ మానస,కాంగ్రెస్ నాయకులు ఒగ్గు దామోదర్,రత్నాకర్ రెడ్డిలు దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వారితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్స్,కాంగ్రెస్ నాయకులు బైర సంతోష్,వార్డు సభ్యులు,విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

